క్లుప్తంగా

సాక్షి పత్రికతో ప్రచారం



'సాక్షి' పత్రికలో ప్రచురితమైన బీఆర్ఎస్ పథకాలను చూపుతున్న కార్యకర్తలు

చిన్నశంకరంపేట(మెదక్): బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రజలకు చూపి ఓట్లు అడిగేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు 'సాక్షి' పత్రికను దీపికగా మార్చుకున్నారు. ఉమ్మడి మండలంలోని శేరిపల్లిలో సోమవారం బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాక్షి పత్రికల్లో ప్రచురితమైన బీఆర్ఎస్ ప్రకటనను ప్రజలకు చూపుతూ ఓట్లు అడిగారు. బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటును వినియోగించుకోవాలి



కొంగోడ్‌లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

కొల్చారం(నర్సాపూర్): ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు మండలంలోని గ్రామాల్లో కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు ఎస్ఐ మహమ్మద్ గౌస్ పేర్కొన్నారు. సోమవారం కొంగోడ్, నాయిని జలాల్‌పూర్, పోతిరెడ్డిపల్లి, అంసాన్‌పల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ మార్చ్‌లో ఏఎస్ఐ తార సింగ్, కేంద్ర బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



తనిఖీ చేస్తున్న ఎస్ఐ

కొల్చారం(నర్సాపూర్): ఎన్నికల వేళ పోలీసులు వాహనాల తనిఖీని ముమ్మరం చేశారు. సోమవారం మండలంలోని పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్ఐ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి ఎస్ఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. మద్యం సేవించి వాహనాలు పడుతున్న వారికి జరిమానా విధించారు.

ఖాజీపేటలో సదర్

నర్సాపూర్ రూరల్: మండలంలోని ఖాజీపేటలో సోమవారం సదర్ నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవులు దున్నపోతులతో విన్యాసాలు చేయించారు. కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, శ్రావణ్, శ్రీనివాస్, దిలీప్, మధు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

వ్యయ లెక్కల పరిశీలన

నర్సాపూర్: ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల వ్యయ లెక్కలను ఎన్నికల వ్యయ పరిశీలకుడు సంజయ్‌కుమార్ సోమవారం తనిఖీ చేశారు. సోమవారం ఆయన నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోటీలో ఉన్న అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.

చెరువులో పడి వ్యక్తి మృతి



శంకర్(ఫైల్)

హవేళిఘణాపూర్(మెదక్): ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బాలనగర్ గ్రామ పంచాయతీలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్‌కు చెందిన దేవాసత్ శంకర్(35) యువకుడు పశువులను నీరు తాపేందుకు వెళ్లగా పశువులు బయటకు రాకపోవడంతో వాటిని కొట్టుకువచ్చేందుకు వెళ్లగా ఈత రాకపోవడంతో నీటమునిగి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఈ విషయాన్ని గమనించిన రైతులు అప్పటికే వెళ్లి వెతకగా శవం లభించినట్లు తెలిపారు. మృతుడికి భార్య కుమారి, ఒక కుమార్తె, ఒక కూతురు ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అమర్ తెలిపారు.

భూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

పెద్దశంకరంపేట(మెదక్): బీఆర్ఎస్ పార్టీని, ఎమ్మెల్యేగా భూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్, కేంద్ర ఎఫ్‌సీఐ మాజీ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళీ అన్నారు. సోమవారం పెద్దశంకరంపేట పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీరమేశ్, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, పున్నయ్య, సలీం తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాలు

- రైతుబంధు వద్దంటున్న కాంగ్రెస్ నాయకులు
- గొడవలు పెడుతున్న మైనంపల్లి
- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి



నందిగామలో పద్మాదేవేందర్‌రెడ్డి బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

నిజాంపేట(మెదక్): బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు సాధ్యమని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని చల్మెడ, నందిగామ, బచ్చురాజీపల్లి, శౌకత్‌పల్లి, తిప్పన్నగుల్ల, వెంకటపూర్(కె) గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఆమెకు గ్రామాల్లో ప్రజలు మంగళ హారతులతో, బోనాలతో ఘనస్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగాయి. ఈసారి మైనంపల్లి వచ్చి గొడవలు పెడుతున్నడన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు 24 గంటల కరెంట్ అందిస్తుంటే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంట్ అందిస్తే చాలని, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుబంధు నిలిపివేయాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. 11 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ రైతులకు 24 గంటల కరెంట్‌ను, రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి పథకాలు ఎందుకు అందించలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే రైతుబంధు రూ.16,000, పెన్షన్ రూ.5,000 కు పెంచుతామన్నారు. గృహిణులకు సిలిండర్‌ను రూ.400 లకే అందిస్తామన్నారు. గతంతో ఎమ్మెల్యేగా గెలిచిన మైనంపల్లి మెదక్‌లో ఎలాంటి అభివృద్ధి చేయకుండా మల్కాజ్‌గిరి పారిపోయాడన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సిద్ధరాములు, వైస్ ఎంపీపీ ఇందిరా కొండల్‌రెడ్డి, మండలాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు కొండల్‌రెడ్డి, చంద్రం, బాపురెడ్డి, భాస్కర్ రావు, సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, ప్రీతి, అనూష, గేమ్ సింగ్, చంద్రవర్ధిని, నరసవ్వ, ఎంపీటీసీలు సురేశ్, బాల్‌రెడ్డి, మండల కోఆప్షన్ గౌస్, బీఆర్ఎస్ నాయకులు నాగరాజు, మావురం రాజు, అబ్దుల్ అజీజ్, లింగంగౌడ్, సంపత్, సంగు స్వామి, రంజిత్ గౌడ్, మహేశ్, ఆకుల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

హవేళిఘణాపూర్(మెదక్): మెదక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి మద్దతుగా సోమవారం మెదక్, హవేళిఘనాపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు సాయిలు, ఉప సర్పంచ్ మోహన్‌గౌడ్, పోచయ్య, రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.



చల్మెడలో ప్రచారం

విజయభేరికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు



వెల్దుర్తి(తూప్రాన్): రేవంత్‌రెడ్డి సభకు తరలిన నాయకులు



శివ్వంపేట నుంచి విజయభేరికి తరలుతున్న కాంగ్రెస్ శ్రేణులు

వెల్దుర్తి(తూప్రాన్): నర్సాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డికి మద్దతుగా నర్సాపూర్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ఉమ్మడి వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల నుంచి ఆ పార్టీ నాయకులు భారీగా తరలివెళ్లారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన సమావేశాన్ని విజయవంతం చేసినందుకు ఆ పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి, సుధాకర్‌గౌడ్, మల్లేశం, నర్సింహారెడ్డి పార్టీ శ్రేణులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

శివ్వంపేట(నర్సాపూర్): నర్సాపూర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయభేరి సభకు మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, సీనియర్ నాయకులు లక్ష్మీకాంతం, నవీన్ గుప్తా, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, రమేశ్‌గౌడ్, గణేశ్, అంజయ్య, నాగేశ్ తదితరులు ఉన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): నర్సాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

ఈటల రాకతో బీజేపీ విజయం పక్కా

మనోహరాబాద్(తూప్రాన్): ఈటల గజ్వేల్‌కు రావడంతో బీజేపీ గెలుపు పక్కా అయిందని రాష్ట్ర సర్పంచ్ ఫోరం ఉపాధ్యక్షుడు మల్లేశ్, మండల బీజేపీ అధ్యక్షుడు కమ్మరి నరేంద‌ర్‌చారి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు.

ఆశీర్వదించండి.. అండగా ఉంటా

గజ్వేల్: నేను మీ గజ్వేల్ బిడ్డను.. ప్రతిరోజు అందరికీ అందుబాటులో ఉంటాను, ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మండలంలోని తిమ్మాపూర్, అనంతసాగర్, బస్వాపూర్, వట్టిపల్లి, పలుగుగడ్డ, మందాపూర్, మునిగడప గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో రేషన్‌కార్డులు, ఉద్యోగాలు ఇవ్వలేదని మండిపడ్డారు. అనంతరం మందాపూర్‌కు చెందిన ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు హన్మంతరెడ్డి, నరేందర్‌రెడ్డి, మల్లేశం, మచ్చేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల సందర్శన

నంగునూరు(సిద్దిపేట)/గజ్వేల్‌రూరల్: గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీలోని పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ బూటియా సోమవారం ఎన్నికల అబ్జర్వర్ జయశ్రీభోజతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా బూటియా మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. సోషల్ మీడియా ప్రచారమయ్యే అసత్యపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, ఎవరైనా ఎన్నికల వాతావరణానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

హామీల అమలులో విఫలం

గజ్వేల్: నేను మీ గజ్వేల్ బిడ్డను.. ప్రతిరోజు అందరికీ అందుబాటులో ఉంటాను, ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మండలంలోని తిమ్మాపూర్, అనంతసాగర్, బస్వాపూర్, వట్టిపల్లి, పలుగుగడ్డ, మందాపూర్, మునిగడప గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో రేషన్‌కార్డులు, ఉద్యోగాలు ఇవ్వలేదని మండిపడ్డారు. అనంతరం మందాపూర్‌కు చెందిన ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.

బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

తూప్రాన్: గజ్వేల్‌లో సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించడమే తమ లక్ష్యమని మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లా కనెక్షన్లు, నిరంతర విద్యుత్ సరఫరా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్, మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, లక్ష్మణ్, దీపక్‌రెడ్డి, రమ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గస్తీలో మూడో నేత్రం

టేక్మాల్(మెదక్): రాజకీయ పార్టీలు ఎలాంటి ప్రలోభాలకు పాల్పడకుండా ఎన్నికల సంఘం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తుంది. ఓటర్లకు నగదు కానుకలు పంపిణీ చేయకుండా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాన్ని నియమించింది. ఈ బృందం వాహనాల్లో గస్తీ చేపడుతోంది. ఇటీవల వాహనాల్లో 360 డిగ్రీలు తిరుగుతూ రికార్డు చేసే ప్రత్యేక సీసీ కెమెరాను అమర్చారు. జీపీఎస్ అనుసంధానం చేయడంతో రాజకీయ నేతల పనితీరు నిరంతరం ఎన్నికల సంఘం పర్యవేక్షిస్తుంది. ప్రజలకు నగదు, కానుకల పంపిణీని గుర్తించేందుకు సహకరిస్తుంది. పోలింగ్ జరిగే వరకు ఈ వాహనాలు గస్తీ కాస్తాయి.



సీసీ కెమెరా ఏర్పాటు చేసిన వాహనం

తల్లి గెలుపు కోసం తనయుడు..



హస్తాల్‌పూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): నర్సాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీతారెడ్డి బరిలో నిలిచారు. ఓ వైపు ఆమెతో పాటు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మరోవైపు ఆమె గెలుపు కోసం తనయుడు శ్రీనివాస్‌రెడ్డి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. సోమవారం మండలంలోని హస్తాల్‌పూర్, మెల్లూర్, పెద్దాపూర్‌లో పర్యటించి కారు గుర్తుకు ఓటు వేసి, తన తల్లిని గెలిపించాలని ఓటర్లను కోరారు.

సంక్షిప్త వార్తలు

◆ బీఆర్ఎస్‌లో చేరికలు



శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని గంగాయిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ గ్రామ బూత్ స్థాయి కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ నాయకులు సింగాయిపల్లి గోపి, బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరగా వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. బీఆర్ఎస్ నర్సాపూర్ అభ్యర్థి సునీతారెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు పనిచేయాలని వారు సూచించారు.

◆ రైలు ఢీకొని వ్యక్తి మృతి

తూప్రాన్: గుర్తు తెలియని వ్యక్తి రైలు ఢీకొని మృతి చెందిన సంఘటన పట్టణ పరిధిలోని బ్రహ్మణపల్లి రైల్వే గేటు సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 45 ఏళ్ల వయస్సు కలిగిన వ్యక్తి రైల్వే గేటు సమీపంలో రైలు ఢీకొని శరీరం పూర్తిగా నుజ్జునుజ్జు అయింది. మృత దేహాన్ని కామారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మృతుడికి సంబంధించిన వారు కామారెడ్డి రైల్వే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

◆ కుమ్మరిపల్లి గ్రామంలో..

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్‌రెడ్డి, మ్యాడం బాలకృష్ణ, మెదక్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు, నాయకులు నరేశ్, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీలు బాప్పల్లి యాదగిరి, శివకుమార్, ప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

◆ కాంగ్రెస్‌లో చేరికలు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు వడ్ల రమేశ్‌చారి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. సోమవారం గజ్వేల్‌లో నర్సారెడ్డి వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు సింగి మల్లికార్జున్ రెడ్డి, సాయి, అఖిల్, నవీన్ మంగళి నాగరాజు, కోక్కొండ సత్యనారాయణ వీరితో పాటు మొత్తం 25 మంది చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాదు సత్యనారాయణ, సతీశ్‌చారి, మండల మైనార్టీ అధ్యక్షుడు మస్తాన్‌పటేల్ తదితరులున్నారు.

ఆలయాల్లో కార్తీక శోభ



కొల్చారం(నర్సాపూర్): శివాలయంలో దీపారాధన చేస్తున్న మహిళలు



చేగుంట హనుమాన్ ఆలయం వద్ద గోపూజ

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని సోమేశ్వరాలయంలో కార్తీక సోమవారం పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సోమేశ్వరాలయంలో లింగార్చన, దీపారాధన చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు సంగమేశ్వర పంతులు, భక్తులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని హనుమాన్ దేవాలయంలో గోపాష్టమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆవులకు పూజలు చేసి, ఆవులకు ఆహారాన్ని అందించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ బాధ్యులు సురేశ్‌తో పాటు గ్రామంలోని భక్తులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట శివాలయంలో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి శివలింగానికి పూజలు చేసి దీపారాధనలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు అపూర్వ స్పందన



ఉసిరికపల్లిలో ఎన్నికల ప్రచారంలో సునీతారెడ్డి, మదన్‌రెడ్డి

- నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): నర్సాపూర్ నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లిన ప్రజల నుంచి బీఆర్ఎస్‌కు అపూర్వ స్పందన లభిస్తుందని నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పోతులబోగూడ, పాంబండ, ఉసిరికపల్లి, శంకర్, టౌర్య, భీమ్లా, సితారం, రూప్ల తండాలతో పాటు, రత్నపూర్, కొత్తపేట, అల్లీపూర్, లింగోజిగూడ, పిల్లుట్ల గ్రామాల్లో ఆమె ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలింపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ,ప్రజాప్రతినిధులు ఉన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాయిలాపూర్ తండాలో సునీతారెడ్డిని గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు చేశారు.

నర్సాపూర్: బీఆర్ఎస్ పార్టీని మహిళలు బాగా ఆదరిస్తున్నారని నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ సునీతారెడ్డికి మద్దతుగా ఆమె పట్టణంలో ఇంటింటి ప్రచారం చేశారు.



వృద్ధురాలిని ఆత్మీయంగా పలకరిస్తున్న సునీతారెడ్డి

కొల్చారం(నర్సాపూర్): నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సునీతారెడ్డిని భారీ మెజార్టీ గెలిపించాలని ఆమె కోడళ్లు కీర్తిరెడ్డి, కృత్తికా రెడ్డి ఓటర్లను కోరారు. మండలంలోని రాంపూర్, కిష్టాపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

నర్సాపూర్ రూరల్: సునీతారెడ్డి తరఫున బీఆర్ఎస్ నాయకులు, ఎంపీటీసీ సంధ్యారాణి, సర్పంచ్‌లు వెంకటలక్ష్మి శ్రీనివాస్, శ్యామల లక్ష్మణ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, చిప్పల్‌తుర్తి పంచాయతీ గిరిజన తండాల్లో ఇంటింటి ప్రచారం చేశారు.

గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా



అల్లాదుర్గం(మెదక్): గడిపెద్దాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్

- అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్

రేగోడ్(మెదక్): కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో తనను మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని అందోల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్ ప్రజలను అభ్యర్థించారు. సోమవారం మండలంలోని మర్పల్లి, రేగోడ్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన క్రాంతికిరణ్‌కు స్థానికులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జైపాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): మండల పరిధిలోని గడిపెద్దాపూర్ గ్రామంలో అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతి కిరణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మునిపల్లి(జోగిపేట): మండల పరిధిలోని పెద్ద చెల్మెడలో బీఆర్ఎస్ శ్రేణులు బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్‌కు మద్దతుగా పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ ప్రభు పటేల్, ఏఎంసీ వైస్ చైర్మన్ నారాయణతో పాటు శంకర్, సుధాకర్, మైబు పటేల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జోగిపేట(అందోల్): అందోల్ – జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో చంటి క్రాంతి కిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు శ్రీధర్ నాయకులు శివ శేఖర్, వీరభద్రరావు, జగన్ మోహన్‌రెడ్డి, లక్ష్మణ్, పడిగే సత్యం, రవీందర్ గౌడ్, ఉల్వాల వెంకటేశం, శంకర్, సునీల్ కుమార్, విజయ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం చేరని ఇల్లు లేదు



మాట్లాడుతున్న రవీందర్

కొండపాక(గజ్వేల్): సంక్షేమ పథకం చేరని ఇల్లు లేదని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని తిప్పారంలో కోరె చరణ్, మాజీ సర్పంచ్ ఆకుల భద్రప్పతో కలిసి సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీల మోసపూరిత మాటలు నమ్మి ఆగం కావొద్దన్నారు. కుకునూరుపల్లి మండల ఏర్పాటు కలను సాకారం చేసిన సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కర్నె లక్ష్మి, కిరణ్‌కుమార్‌చారి, మహిపాల్, నాయకులు కిష్టారెడ్డి, కొండల్‌రెడ్డి, కరుణాకర్, ఈశ్వరప్ప, రాములు, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి,
జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
కె. లక్ష్మణ్
9502735264